
చిత్రప్రమణము

"స్సార్, చదువుకున్న వారిలా వున్నారు, ఇంగ్లీషు బాగా తెలిసిన వారులా కనబడుతున్నారు!" అని ఇంగ్లీషులో అడుగుతూ అందరివంకా పరిశీలనగా చూస్తున్నాడు. సన్నగా పొడుగా, చామన ఛాయగావున్న యిరవై ఆయిదేళ్ళ యువకుడు.

బస్సులోని వాళ్ళందరూ బడిపిల్లల్లా అతని వంక చూశారు. మాసిన పైజమా; అంతకంటే మాసిన షర్టూ; ఎణ్ణికమ్మి కొట్టుకున్న జుట్టు; చేతిని వాచీ; అరిగిపోయిన బెల్టు బూటూ!

తెలిసినవాళ్ళు నొసలు విరిచారు. తెలిసీ తెలియని వాళ్ళు నోళ్ళు తెరిచారు.

"అయ్యా, నా మనవి వినండి, దయచేసి" అతడింగ్లీషులో ప్రారంభించాడు. బస్సంతా నిశ్శబ్దము క్లీనరు బాయిలరులో నీళ్ళు పోస్తున్నాడు.

"నాది మద్రాసు. యం. ఏ పట్టభద్రుడిని. బెనారస్ యూనివర్సిటీలో ఫిలాసఫీ లెక్చరరుగా అయిదేళ్ళ నుంచి పనిచేస్తున్నాను. నేను దక్షిణాదివాడిని కావడంవల్ల అక్కడివాళ్ళు గిట్టక నాపై చేతబడి చేయించారు. మతిచెడింది. ఉద్యోగం వూడగొట్టారు. కుటుంబంతో బండెక్కాను. దొంగలు పర్సు కొట్టేశారు టిక్కెట్లుకూడా పర్సుతో నేపోయాయి, మేమిక్కడే ఆగిపోవలసి వచ్చింది. డబ్బు పంపుమని యింటికి ఫోన్ చేశాను. మనిషో, మనియార్డరో సాయంత్రానికి రావాలి అన్నం ముఖం చూచి మూడురోజులయింది నేనెలాగో వుంటాననుకోండి. కాని స్టేషన్‌లో యిద్దరు పిల్లలూ తల్లీ అల్లాడుతున్నారు, వాళ్ళనుచూస్తే కడుపు తరుక్కుపోతోంది. నన్ను చూసి "నాన్నా, ఆకలి?" అని అంగలారుస్తుంటే కన్నీరుతప్ప మరేమీ పెట్టలేని అసహాయస్థితిలో మిగిలిపోయాను.

ఇదేమో తెలుగుదేశం. నాకు తెలుగు బొత్తిగారాదు. అందరికీ తెలిసి చెప్పండి. దయచేసి మాకు ఒక్క పూట భోజనానికి సరిపోను సహాయం చెయ్యండి. అంతకంటె ఎక్కువ నేను ఆశించటంలేదు. నేను మామూలు యాచకుడిని కాదు".

అంతా మంత్రముగ్ధుల్లా విన్నారు. అతని భాషలో జలపాతాలు. శైలిలో వశీకరణ. గొంతులో దైన్యము, కళ్ళల్లో నీళ్ళు!

చాలామంది "అయ్యో, పాపం!" అని నొచ్చుకున్నారు. ఎవరికి తోచింది వాళ్ళిచ్చుకున్నారు. "ఎందరికని యిస్తాం!" అని కొందరు "ప్చ్" అన్నారు: దానకర్ణుల్లా యిచ్చిచ్చి అలిసిపోయినట్టు! (కర్ణుడా ముక్క అని వుంటే బ్రతికేపోయేవాడు)

అతడందరికీ వందనాలు చెల్లించి బస్సుదిగి వెళ్తుండగా "అరేయ్, రామలింగం!" అన్నాడు ప్రక్కన నిలబడి అంతా గ్రహించిన లక్ష్మీపతిగారు.

అతడు తెల్లబోయి అంతలోనే సర్దుకుని "ఓ...మిమ్మల్నెక్కడో చూశాను..." అన్నాడింగ్లీషులో నొసలుచిట్లించి ఆకాశాన వెతుకుతూ,

"నన్ను చూడట మేమిట్రోయ్!" అన్నాడు లక్ష్మీపతి ఆశ్చర్యమూ,నవ్వూ మేళవించి,

"...అవును మొన్న మా తండ్రిగారి అస్తికలు గంగలో కలపటానికి వచ్చినప్పుడు కాశీలో కలిశారు కదూ...!" అన్నాడు రామలింగం ఆంగ్లంలోనే.

"అఘోరించావులే పదవోయ్!" అని అంటూ భుజంమీద చెయ్యివేసి హోటలుకేసి లాక్కుపోయాడు లక్ష్మీపతి. బస్సులో అలజడి: అహంకారం: తిట్లూ శాపనార్థాలు. రామలింగం అడుగులు వడివడిగా దూర దూరంగా పడుతున్నాయి.

"ఇదెక్కడ ఖర్మరా నీకు?"

"నథింగ్ సర్!"

"ఇక తెలుగులో యేడవ్వోయ్ ఫరవాలేదు!"

"నాకు తెలిస్తేగా ముందు! రామలింగం పళ్ళతో నవ్వాడు. అదీ నిజమే! అతనికేమి తక్కువో అతనికే తెలియదు ఆ విషయము పరిశోధించటానికతని తండ్రి ఎంతలావు పత్తేదారును పెట్టినా అతగాడు పీటీ అయిపోయి ఏ బడిపంతులు పనో చూసుకునేవాడు.

పదెకరాల గనిగడ్డ కాసామి నరసింహం గారు ఆయన తన కొడుకులిద్దరినీ నెత్తిమీద పెట్టుకొని పెంచాడు. కోరితే కొండమీద కోతినైనా తెచ్చేవాడు. కాని డబ్బులుగామాత్రం చిల్లుకానీకూడా ఎన్నడూ చేతికి దొరకనిచ్చేవాడుకాదు. ఆ విషయంలో ఆయనకు కొన్ని నిశ్చితాభిప్రాయాలున్నాయ్!

పిల్లలకు ముద్దుకోసం డబ్బులిస్తాం. ముద్దు ముద్దుగా వాళ్ళు ఖర్చు కలవాటు పడతారు. నిమ్మతొనలూ, తిమ్మిరి బిళ్ళలూ మెల్లమెల్లగా బీడీలు సిగిరెట్లుగా మారతయ్! ఆ పయిన తాగుడూ, జూదమూ ... అలా ... అలా సవాలక్ష!

డబ్బు విలువ పూర్తిగా తెలిసిందాకా పిల్లలకు పైసాకూడా చేతికివ్వకూడదు తెలిసింతర్వాత వాళ్ళే సంపాదించుకుంటారు. అట్లా పెంచటంవల్లనే తన పెద్ద కొడుకు వాసు పెద్ద ప్రయోజకు డయ్యాడంటాడు నరసింహారావు గారు, సగర్వంగా అప్పుడప్పుడూ, మారణాస్త్రాలకు విరుగుడు కనిపెట్టిన మహా శాస్త్రజ్ఞుడిలా!

వాసుమాత్రం తక్కువ్వాడా? ఒక వైపున చదువుకుంటూనే చిన్న తరగతి పిల్లలకు ప్రయివేటు చెప్పేవాడు. తన ఖర్చులు పోను నెల నెలా యిరవయ్యో, పాతికో వెనకేసేవాడు. విన్న వాళ్ళెవరైనా ముక్కుమీద వేలు వేసుకోవలసిందే! పద్దెనిమిదేళ్ళ నిండకముందే ఓవర్సీరయ్యాడు. యిప్పుడు సూపర్వైజరయి యీ చేతా ఆ చేతా సంపాదిస్తున్నాడు.

నరసింహంగారు రెండో కొడుకు విష

---

(77 వ పేజీ తరువాయి)

అతను పత్రికావిలేఖరుల గోష్ఠి ఏర్పాటుచేశాడు. విలేఖరులు వాటిని ముందుకూ వెనక్కూ తిప్పి వాసన చూసి నిశితంగా పరిశీలించి అవి రాతియుగంనాటివేనని తేల్చారు. పొరుగిళ్ళ అమ్మలక్కలూ, వృద్ధులూ పెద్దలూకూడా వచ్చి వాటిని చూసి పోతున్నారు. ఒక బామ్మగారు "గాయత్రీదేవిని చాటుకు పిల్చుకు వెళ్ళి మీ ఆయనకేమైనా పిచ్చా ఏమిటమ్మా రాచ్చిప్పలు ఇప్పుడు మాత్రం మనం వాడుకోటం లేదూ పులుసు కాచుకునేందుకు? అయితే మనం రాతియుగంలో వున్నామా?" అది గాయత్రీదేవి సర్దిచెబుతూ "అదికాదులెండి బామ్మగారూ. అవి పైకి అలాగే కనిపిస్తాయి. ఆయనెంతో పరిశోధించి తెలుసుకున్నారు. చదువురాని మన ఆడవాళ్ళకేం తెలుస్తాయి. అటువంటి విషయాలు?" అన్నది. "ఏమిటోనమ్మా. అంతా చోద్యంగావుంది. పిదపకాలం" అని గొణుక్కుంటూ వెళ్ళిపోయింది బామ్మగారు.

విలేఖరుల పుణ్యమాఅని హనుమంతరావు పరిశోధన అన్నిపత్రికల్లోకి ఎక్కింది. జ. ధం. వి. సం వారు సమావేశమై ఈ కిరాతక కృత్యాన్ని గురించి చర్చించారు. హనుమంతరావును హత్యచేయడంతప్ప మరోమార్గం లేదని దృఢనిశ్చయానికి వచ్చారు. హత్య ఎవరు చేయాలి. ఎల్లాచెయ్యాలీ అన్న ప్రశ్న వచ్చింది. ఒకరి మొహాలు ఒకరు చూసుకున్నారు. కత్తితో చేయాలని ఒకరు, పిస్తోలుతో చేయాలని ఒకరు. విషం ఇవ్వాలని ఒకరు సలహా ఇచ్చారు. ఎల్లాచేసినా నేరం బయటపడే అవకాశం ఉందని అనుకున్నారు. అందుకని ఎవరైనా పాములవాణ్ణి మంచి చేసుకుని, లంచం ఇచ్చి, అతనిచేత ఒక పొగరుమోతు త్రాచుపామును హనుమంతరావు మీదకు ఉసిగొలిపించాలని అనుకున్నారు.

ఒకరోజు సాయంత్రం చీకటిపడే సమయంలో హనుమంతరావు చెరువుగట్టుమీద నుంచి వెళ్తుండగా కాపువేశారు. అదను చూసి పామును విడిచిపెట్టారు. అది సరాసరి వెళ్ళి తన బలంకొద్దీ హనుమంతరావు కాలుమీద కాటువేసింది. మరుక్షణంలో "హా చచ్చితిని. చచ్చితిని" అంటూ గిలగిల తన్నుకుని ప్రాణాలు వదిలింది పాము. హనుమంతరావు దానివంక చూసి వికటాట్టహాసం చేస్తూ మీసం తిప్పాడు.

(వచ్చే నెల 'స్వామీసారస్వతానంద')

★


యంలో కూడా అదేపద్ధతి అవలంబించాడు. కాని ఫలితం మారింది.

చిన్న కొడుకు కావటంవల్ల వెన్నపూసో, బియ్యమో, మినుములో చాటుగా అమ్మినప్పుడల్లా అణా, బేడా యిచ్చేది చిన్నప్పుడు రామలింగానికి వాళ్ళమ్మ. పెద్దయినకొద్దీ అయిదూ పదీ యిచ్చింది. హైస్కూలులో చేరింతర్వాత పాతికాపరకాకూడా యిచ్చింది. (కాని రామలింగం యస్సెల్సీ పండుకు ఎగిరెగిరి అలిసిపోయాడు.) అదీ చాలక పెట్టెలన్నిటికీ మారు తాళాలు సంపాదించాడు రామలింగం లెక్కచూచుకున్నప్పుడల్లా తండ్రికేక లేసేవాడు. గగ్గోలు పెట్టేవాడు. నెత్తీ నోరూ బాదుకునేవాడు. ప్రతిసారీ యేదో సర్ది చెప్పేది శాంతమ్మ. బంగారుతల్లి. మనసులోనే దణ్ణం పెట్టుకునేవాడు రామలింగం. అలాంటి తల్లి హఠాత్తుగా మరణించటంతో రెక్కలులేని పక్షిలా కూలిపోయాడు రామలింగం. తల్లి గుర్తొస్తేచాలు తల్లడిల్లిపోతాడు. ఈ లోకాన్నే మర్చిపోతాడు.

ఆ మాతృమూర్తి మరణశయ్యమీద వుంది. రామలింగాన్ని తలదగ్గర కూర్చోమంది. అతని ముఖాన్ని రెండుచేతుల్లోకి తీసుకుంది. కళ్ళల్లోకి లోతుగా చూసింది. రామలింగం మొదట భయపడ్డాడు "ఎలా బతుకుతావో నాయనా? నేను పోతున్నా!" అంది గొంతు ఒణికింది. కళ్ళనిండా నీరు గిర్రున తిరిగినయ్, రెప్పలు వాలినయి, చెంపలమీద కాలువలు పారినయి. ముఖం పక్కకు వాలింది "అమ్మా" అని అవురుమని పైనబడి యేడ్చాడు రామలింగం,

తల్లిలేని బిడ్డకు యేలోటూ రానియ్యలేదు నరసింహంగారు. లాభం లేదని చదువు మాన్పించాడు. పెళ్ళిచేశాడు. వ్యవసాయంలోకిదించాడు. అదీ చేదుమందులా తయారైంది చదువల్లనే. పనంటే బద్ధకం. పొలమంటే భయం!

"పెరిగి పెద్దయ్యాక యేదోవిధంగా కాసీ సంపాదించటం నేర్చుకోవాలి. ఉన్నది గదా అని తింటూకూర్చుంటే ఎన్నాళ్ళొస్తుంది, అరగదీస్తే కొండల్లాంటివే కరిగిపోతాయి" అనేవాడు. రామలింగం బుర్రలో అంకుశంలా గుచ్చుకునేట్టు తలమునిగే బాకీలున్నయ్యనేవాడు. ఎల్లయ్యకు వెయ్యి మల్లయ్యకు రెండు వేలు, పుల్లయ్యకు అయిదువేలూ అని రోజూ సంద



కాద లెక్కలుచెప్పేవాడు. అన్నిబాకీలు ఎందుకు చేసిందెప్పుడూ చెప్పలేదు. ఎవరూ అడగనూ లేదు.

భార్యపోయినప్పటినుంచీ విలాసాలకు మరిగి ఆస్తి పెట్రోల్లా తగిలేస్తున్నాడని అక్కడక్కడా అనుకుంటున్నారు. అందులో నిజ మెంతోమరి!

రామలింగానికి మాత్రము అడుగడుగునా ఆర్థికబాధ జాస్తయినమాట పూర్తిగానిజం. భార్య కాపురానికొచ్చింది. ఖర్చులు బాగా పెరిగి పోయాయి. చేతికికానీ వచ్చేదారిలేదు. లేనివాడు కానందున, అవసరమయినందున అందినంత అప్పుతీసుకుని అడిగినంతకు ప్రామిసరినోట్లు గుద్దుతున్నాడు ఉన్నవాళ్ళూ, కష్టపడిసంపాదించుకున్నవాళ్ళూ మేమిస్తాం మేమిస్తాం అని ఆశపడి అప్పు పెడుతున్నారు రామలింగానికి. కొత్తకాపురం స్వర్గంలా దొర్లిపోతోంది.

ఉన్నట్టుండి ఒకనాడు రాత్రికి రాత్రే కొంత డబ్బుతోనూ, భార్యనగలతోనూ రామలింగం అంతర్ధాన మయ్యాడన్నవార్త తెల్లవారేసరికే ఊరంతా పొక్కిపోయింది.

సీతను వెతకబోయిన కోతుల్లా అప్పుల వాళ్ళు తలోవైపుకు వెళ్ళారు నిద్రముఖాలతోనే. దక్కిన వాళ్ళకు దక్కింది. దక్కని వాళ్ళు విభీషణుల్లా నరసింహంగారి వద్దకెళ్ళి దక్కిన వాళ్ళ పేర్లుచెప్పి, "వాళ్ళమీద కేసు పెట్టండి; మీసొమ్ము మీకు దక్కుతుంది" అని తిరుమంత్ర ముపదేశించారు.

తరువాత పది పదిహేను రోజులదాకా ఎక్కడ యేనోట యేమాట విందామన్నా రామలింగం కథే! కాని ఆహార పదార్థాల ధరలు రోజుకొక రకంగా విపరీతంగా పెరిగి పోవటంతో రామలింగాన్ని మర్చిపోయి అందరూ తిండి సమస్య గురించి ఆలోచిస్తున్నారు ప్రస్తుతం!

* *

ఆరు నెలలనుంచి అంతులేని రామలింగం హఠాత్తుగా కన్పించటంతో ఎలాగయినా నచ్చజెప్పి అతనిని ఇంటికి తీసికొనివెళ్ళాలని చిన్నప్పుడు ఓనమాలు నేర్పిన లక్ష్మీపతిగారి వుబలాటం.

ఇద్దరూ హోటల్లో కూర్చున్నారు. లక్ష్మీపతి ఎలా ప్రారంభిద్దామా అని ఆలోచిస్తున్నారు.

"బ్రతుకుండి కాడి పారేసి పారిపోవటం ధర్మం కాదబ్బాయ్. కష్టమైనా సుఖమైనా ఎదుర్కొని లాగటంలోనేవుంది ఆనందం." పొడిగా నవ్వుతూ తలూపాడు రామలింగం.

ఇంతలో వచ్చేపోయేవారి చూపులన్నీ ఒక్కచోటు రాసి పడ్డాయి. ఆ రాసి లోంచి ఓ కొత్త జంట లేచింది, ప్రేమికులో, దంపతులో మరి. (అదే అందరినీ పీడించే సందేహం) అడుగులో అడుగులు వేసుకొంటూ ఓర చూపులు చూసుకుంటూ, భుజం భుజం రాసుకొంటూ విలాసంగా పోతున్నారు. రామలింగం మనసు కళ్ళెం తెంచుకుని సుభద్ర దగ్గరకు పరుగెత్తింది.

"మొన్న ఆ సుబ్బయ్య కొడుకు సూర్యానారాయణ యేం చేశాడో చూశావూ ..." అన్నాడు లక్ష్మీపతి. ఏం తెలీనట్టు చూశాడు రామలింగం. "అత్తారింటి కెళ్ళాడు, నిన్ను విడిచి బ్రతకలేను నాథా అని కొత్త పెళ్ళాం వెంట పడింది. మూడో నాటికి వచ్చి తీసుకెళ్ళకపోతే చచ్చినంత వట్టేసుకుని యింటి కొచ్చాడు. కట్నాం లేకుండా గడప తొక్కనివ్వనూ, పనేమీ పిల్లేదన్నారు తల్లీ తండ్రీ కట్నాం డబ్బు యీ యేటి కివ్వలేనని కంట తడిబెట్టుకున్నాడు తాను వచ్చేటప్పుడు మామగారు. ఇంకేముంది తెల్లవారే సరికి చచ్చివూరుకున్నాడు - ఎండ్రిన్ తాగి. మరో సంగతి విన్నావూ?"

రామలింగం మనసు సుభద్ర చుట్టూ తిరుగుతోంది. లక్ష్మీపతి చెప్పుకుపోతున్నాడు, "నిన్న మనవూరు కారేసుకుని టీకాలవాళ్ళొచ్చారు. మసూచికో, కలరాకో, క్షయకో కాదు టీకాలు; సంతానానికి! జనమంతా ఎగబడి వేయించుకున్నారు, ఇక గొడ్డుబోతులు కనాల్సిందే తప్పకన్నా వాళ్ళకు కనేపనిలేదు. ఈ కాలపు యువకులింత పిరికి వాళ్ళవుతున్నారేమోయ్?"

మరో సందర్భంలో అయితే పరిమిత సంతానాన్ని గురించి పెద్ద వుపన్యాసం దంచేవాడు రామలింగం. కాని యిప్పుడు తనకొక విచిత్రమైన వూహ తోచింది. ఈ ఆడవాళ్ళకు

మోపేవనీ, కనేవనీ లేకపోతే ప్రపంచాధిపత్య మెప్పుడో హస్తగతం చేసుకొని వుండేవాళ్ళు! ఒక్కొక్క స్త్రీ మనసు ఒక్కొక్క మహా సామ్రాజ్యం. అందులో ఎవరు వజీరులో ఎవరు ఫకీరులో ఎరిగినవారులేరు. ఒకనాడు సుభద్ర సర్వస్వానికి తానే అధినేతననుకుని మురిసిపోయాడు. కాని "తానేమీకాదు" అని తెలుసుకోటానికెంతో కాలంపట్టలేదు. ఒక అపురూప సంఘటనవల్ల ఆపాతాళ రహస్యం బయటపడింది. అది జరగకపోతే తానూ సామాన్య సంసారిలా మిధ్యానుభూతులతో మిడిసిపడుతూ వుండేవాడు కాబోలు!

కాని నిజమైన నికృష్టజీవనం కంటే నిజమనిపించే అబద్ధపు బ్రతుకే హాయేమో ననిపిస్తుంది. ఆ దౌర్భాగ్యపు దృశ్యం మాటి మాటికి కన్నుల ముందు సాక్షాత్కరిస్తోంది.

* * *

"సుభద్రా, సినిమాకు రేడీ,"

"ఇప్పుడా చెప్పేది? టయిమయిపోయింది; రేపు..."

"ఇవ్వాళ మళ్ళీ తిరిగిరాదు. రేపురేపే, కాపీ తర్వాగా. నీకు బ్రహ్మాండంగావుండే చీరె, జాకెట్ సెలెక్టు చేస్తాను."

"చెయ్యండి చూద్దాం" అని ఆమె స్నానాని కెళ్ళింది. "ఆడవాళ్ళకు వేషధారణ మీదమోజు తగ్గేందుకేదయినా మందుకనిపెడితే ప్రపంచంలో చాలా పనులు సకాలాని కవుతాయి." అనుకున్నాడు బట్టలపెట్టె తెరుస్తూ.

"ధగద్ధగాయమానంగా మెరిసే వల్లంచుల ఎఱ్ఱచీర, అంతకంటే ఎఱ్ఱని ట్వీంకిల్ జాకెట్! శివుని మీదికి దండెత్తిన మన్మధుని జెండా యేపాటిది" అనుకున్నాడు అవి ధరించిన సుభద్రనుకాంచి. చీరెవిప్పేసరికి మడతలోనుంచి కాగితం జారి కిందపడింది. విప్పి చూచాడు.

సుభద్రా!

జీవితంలో మరపురాని మధురఘట్టాలన్నెం

---

## తెలుగు కథా సంచిక
## తెలుగు కథా ఎన్నిక

జూన్ నెల సంచిక "ప్రత్యేకతలు"గల కొందరి రచయితల కథల్ని అలంకరించుకుంటున్నది. వివిధ ప్రక్రియలు గల ఈ కథల్లో మీకు నచ్చిన కథని ఎంచుకుని, దానిపట్ల మీకుగల అభిప్రాయాన్ని మాకు తెలియజేయండి. మాకు నచ్చిన అభిప్రాయానికి కొంత పారితోషిక మిస్తాము. మీ అభిప్రాయం మెజారిటీ వర్గానికి సంబంధించి వుండాలనే నిబంధన ఏమీ లేదు! అదే సంచికలో ఒక కూపన్‌గూడా ఏర్పాటు చేస్తూన్నాము. దాన్ని పూర్తిచేసి, మీకు నచ్చిన కథపై మీ అభిప్రాయాన్ని జతచేసి పంపడమే-పాఠకులు చేయవలసినపని.

ఈ తెలుగు కథా ఎన్నికపట్ల పాఠకుల సహకారాన్ని అర్థిస్తున్నాము.

—సంపాదకుడు.

టినో దాచుకున్నాం. రాధకైనా మురళీమోహన రవంతో శృతిగలిపి శృంగార గీతాలు ఆలపించిన మధురక్షణాలు మరలిరావుగదా! పరీక్షలు తెలిసినపూట పూవోటలో పరుండి కన్న కలలు నిజమయ్యాయి. వివాహితులెన్నటికీ మొదటి తరగతి మిత్రులు కారు. కలలు పండిన కైపులో పడి నన్ను మరచిపోతావులే! కనీసం యీ చీరె చిరిగిందాకా నైనా గుర్తుంటాననే ఆశతో.

శుభాకాంక్షలతో

కృష్ణ.

అగ్నిగోళాలు విచ్చినట్టు వెయ్యిశూలాలు గుచ్చినట్టు, పిడుగులు వర్షించినట్టు, యేడేడు సంద్రాలు పొంగినట్టు మనస్సులో ఘోష, గుండెమీద యేడు రోకళ్ళపోటు క్షణంలో ముచ్చెమటలు పోసినయి.

బట్టలన్నీ చిక్కురొక్కురుగా పెట్టెల్లో పారేశాడు ఒకనల్లచీరె నల్ల జాకెట్ మాత్రం పెట్టెమీద పెట్టాడు. ఉత్తరం మడిచి పర్సులో పెట్టి జేబులో పెట్టుకున్నాడు ఏమీ యెరగనివాడిలా. కిటికీ గ్గిర నిలబడ్డాడు. మనసు సంభాళించుకుని స్నానం చేసి చేరెచుట్టుకుని వస్తుంది సుభద్ర. పసుపు పచ్చని మేనిపై నీళ్ళ చుక్కలు బంగారు సంజవెలుగులో ముత్యాల్లా మెరిసిపోతున్నాయి. కిటికీనిచూచి కిలకిలా నవ్వింది దేవతలు మూర్ఛపోయేట్టు నవ్వింది. పురుగులుపాకి రామలింగం ఒళ్ళంతా జలదరించింది. తడిసిన సుభద్ర ముంగురులు ముఖంమీద నాట్యంచేస్తూ అతనిని వెక్కిరిస్తున్నాయి. "బ్రహ్మాండంగా చేశారే! నల్లచీరెలంటే నాకు చిన్నప్పటినుంచీ ఎంతోయిష్టం" అన్నది.

"నీ మనసు కనిపెట్టేశాను!" అన్నాడు విషంగానవ్వి. "పోదామా!" అన్నది మరో పదినిమిషాల్లో ముస్తాబు ముగించి.

"టయిమయి పోయిందిగా" అన్నాడు ముఖం తిప్పుకుని.

"అయితే యేంలెండి"

"సగంనుంచి చూట్టం తలనొప్పి"

"మీరు మళ్ళీ చూస్తారుగ"

"రోజూ చూచేవాళ్లు మొదలెరగనే యెరగరు. ఎప్పుడన్నా చూసేవాళ్ళే పూర్తిగా చూస్తారు. నేనేదీ చూడలేని గుడ్డివాడిని" అంటూ విసురుగా వెళ్ళిపోయాడు. ఇల్లంతా చీకటయింది. సుభద్ర లైట్లు వెలిగించడం మరచి పోయింది.

వీధి దీపంవద్ద జనం గుంపుగా వున్నారు. ఒక బిచ్చగాడు సున్నపు గోడపై మసిబొగ్గుతో బొమ్మగీస్తున్నాడు. వాయువేగంతో ఆకాశాన ఎగిరిపోయే రావణాసురుడు; పదితలలు; యిరవై చేతులు; వీపున విలపించే సీత.

"ఇష్టంలేని సీతనెలా ఎత్తుకు పోయాడు?" యువకుని ప్రశ్న.

"తప్పునాయనా కళ్ళు పోతాయి" వృద్ధుని జవాబు.

"లేకపోతే గీతెందుకు దాటిందీ...అని?" యువకుని సందేహం.

రామలింగం క్షణమాగి సాగిపోయాడు. పోయి పోయి ఒక మురుగుతూము గోడమీద కూర్చున్నాడు.

ఎవరీ కృష్ణ? గోపాలకృష్ణా? రాధాకృష్ణా? మురళీకృష్ణా? పెళ్ళిచూపులనాటినుంచి యీ క్షణంవరకూ తా నెరిగిన సుభద్ర నడతను తవ్వితవ్వి పోగులు పోస్తున్నాడు.

పెళ్ళయిన కొత్తలో ఏడుకొండలస్వామి చుట్టూ తొమ్మిదిరాళ్ళు పొదిగిన ముచ్చటయిన ముద్దు టుంగరం పెట్టుకునేది సుభద్ర.

"ఈ రింగెవరిది?"

"కృష్ణది"

"కృష్ణంటే ఎవరూ?"

"మా ఫ్రండు మీకు పరిచయం చేద్దామనుకుంటే పడనేలేదు."

"ఆడా, మగా?" అందామనుకున్నాడు కాని సిగ్గేసింది. ఇంత ముఖ్యమైన పదాలు నపుంసకాలయినందుకు (ఆడా మగా కానివి) ఇంగ్లీషు భాషమీద ఎంతో కోప మొచ్చింది.

ఆ రింగు, ఆ కృష్ణ ములుకులై అతని మనసులో నాటినయి. అనుమానంతో, బాధతో హృదయం కుమిలి పోయింది. సభ్యత కోసం సహించాడు. మరచిపోవాలని ప్రయత్నించాడు. ఆరిపోయిన దనుకున్న కుంపటిలో చితుకులు వేసి భగ్గుమనిపించింది ఆ లేఖ. రగిలి రగిలి



మండిన మంట సర్వనాశనమైతే గాని చల్లారదేమో!

అతడు చాలాసేపు అలానే కూర్చున్నాడు. పొద్దు పోయింది. వూరు మాటుమణుగుతోంది. పేదవాడి కడుపులో పేగుల్లా కప్పలరుస్తున్నాయి. ఇంటికి వెళ్ళాలనిపించలేదు. అప్పు కోసం ఇల్లు ఇల్లూ తిరిగాడు. కాతాదారులంతా సమ్మెచేసినట్టున్నారు. ఎవర్ని బ్రతిమాలినా మొండి చేతులు త్రిప్పుతూ పాత కాతాలు గుర్తు చేశారు. తిరిగి తిరిగి వేసారిన రామలింగం గతి లేక అర్ధరాత్రికి ఇల్లు చేరాడు. త్వరగానే తెల్లవారింది. రామలింగం పత్తా లేడు. సుభద్ర నగలపెట్టె చిన్నబోయింది.

అలా ఆ సంఘటన భూతమై పట్టి క్షణాల మీద యిల్లు వెడల నడిపించింది. ఈ మూడు మాసాల్లో అతడు బ్రతుకులో రుచులన్నీ చవిచూచి చప్పరించాడు. కాఫీ హోటల్ క్లీనరు దగ్గరనుంచి విశ్వవిద్యాలయ ఉపన్యాసకుడిదాకా అవతారాలు మార్చాడు. శతవిధాల బ్రతక నేర్చాడు. ఇన్ని అనుభూతులలోనూ ఆనాడు కిటికీలోనుంచి నవ్విన సుభద్ర అలానే నవ్వుతూనే కవ్విస్తూనే వుంది అజ్ఞాత మాధుర్యంతో. మరచిపోదామనుకున్న కొద్దీ వేళ్ళూరుతోంది. మనసులో ఒక్కొక్కసారి కోపమూ మరోసారి పరితాపమూ మండుతున్నాయి.

స్వీటూ, హాటూ, కాఫీ అన్నీ అయిం తర్వాత బిల్లు 110 పైసలయింది. రామలింగం యివ్వబోయాడు "ఒద్దులేవోయ్ నీవు మద్రాసు దాకా పోవాలి!" అన్నాడు. "పర్వాలేదులెండి" పట్టుపట్టాడురామలింగం. కాని అతనిని బయటికి నెట్టి బిల్లు చెల్లిస్తూ "నీ పర్సుకూడా పోయిందిగా, పాపం!" అన్నాడు రామలింగం నవ్వి "సుఖం తాలూకు పర్సు ఎప్పుడో పోయింది. జీవితానికి సరిపడే దుఃఖం మాత్రమే యీ పర్సులో వుంది" అన్నాడు.

"ఇది సుఖమనీ, ఇది కష్టమనీ భావించటంలోనే వున్నాయిగాని, బాహ్యజగత్తులో అవి లేవబ్బాయ్" అన్నాడు లక్ష్మీపతి. రామలింగం మళ్ళీ ఆలోచనలో పడ్డాడు. బయటి కొచ్చేసరికి బస్సువచ్చింది. లక్ష్మీపతి చెయ్యెత్తాడు. ఆగింది. "పదవోయ్" అని రామలింగాన్ని ఎక్కించి తానెక్కాడు. బస్సువూపులకు జనం నిద్రలో తూగుతున్నారు. రామలింగం బుర్ర ఆలోచనలతో రేగుతోంది. తన మీద తనకే జాలీ అసహ్యమూ వేసింది. ఎందుకు బస్సెక్కాడు? ఎక్కడికి వెళ్తున్నాడు.? తనకు వెళ్ళాలని వుందా? యాంత్రికంగా జరుగుతోందా? రామలింగం తేల్చుకోలేక పోయాడు. భార్యలను నమ్మి ఆరాధించే భర్తలున్నారు. పరపురుషులకు తార్చేవాళ్ళున్నారు. అంతా సుఖ పడుతూనే వున్నారు. అలాంటి వాళ్ళంటే పరమ అసహ్యంగా వుండేది రామలింగానికి. కానిఇప్పుడువాళ్ళమీద జాలివేస్తోందేం? తానుకూడాదిగజారిపోతున్నాడా ఏదీ తేల్చుకోలేకపోయాడు. బస్సు డమడమాల మోతలో ఆలోచనలుకూడా అందటంలేదు. "ఈ పాటున బస్సులోంచే దూకితే ఎలా వుంటుంది! భయము వేసి "ఛీ ఛీ" అని మనసును తిట్టుకున్నాడు.

* * *

ఆ రాత్రి యిల్లుచేరిన రామలింగం మీద తండ్రి భగ్గుమని మండిపడ్డాడు. ఛండాలుడా అన్నాడు, దౌర్భాగ్యుడా అన్నాడు; చెడబుట్టావన్నాడు. వళ్ళుపటపట మనిపించాడు. తనకు పెత్తనమూవద్దు, పేలాలువద్దు-అని తాళాలు విసిరిపారేశాడు. ఇష్టమొచ్చినట్టు తగలేసుకోమన్నాడు, తనకు రామా కృష్ణ చాలన్నాడు. మామూలు పాఠమంతా చదివి తాళాలు తీసుకుని మళ్ళీ మొల్లో కట్టుకున్నాడు.

* * *

రావణ వధానంతరం సీతలా సంతోషమూ దుఃఖమూ సమపాళ్ళలో మేళవిస్తూ మెల్లగా పడకచేరి పాదాలొత్తుతూంది సుభద్ర. రామలింగాన్ని జెర్రులు పీకుతున్నాయ్! పెళ్ళి కాని సుభద్ర తాలూకు వూహా సన్నివేశాలూ, వివాహానంతరపు వాస్తవ చిత్రలూ అతనిని గుంజీలు తీయిస్తున్నాయి. ఎక్కువ్వు విన్న రామలింగం ఆవలికి తిరిగి మునగతీసుకుని పక్కే గరుచుకున్నాడు. ఎన్నెన్నో అడగాలనుకున్న సుభద్ర యేమీ అడగక ముందే తెల్లవారిపోయింది.

ప్రొద్దున్నే బజారుకెళ్ళిన రామలింగాన్ని అప్పులవాళ్ళు గూడబాతుల్లా చుట్టుముట్టారు. అతడిలా దేశాలపాలైతే ఆస్తి రాదు. ఆస్తి రాకపోతే అందరినోట్లో మట్టే. ఏడ్చారు; ప్రతిమాలారు. బెదిరించారు. అందరికీ ధైర్యం చెప్పి యిల్లు చేరాడు. అన్నం సహించలేదు. మళ్ళీ యెప్పుడు పోదామా అనిపిస్తుంది. ఎందుకు వెళ్ళినట్టూ మొదట? ఎందుకు తిరిగి వచ్చాడు? మళ్ళీ ఎందుకు వెళ్తున్నాడు? ఈ సుభద్ర నిర్దోషి అయితే తనెందుకు నిలదీసి అడగదు?

సాయంత్రమయింది. సుభద్ర వంటపనిలో వుంది. తండ్రి బయటికెళ్ళాడు. కాలుకాలిన పిల్లిలా యింట్లోకి బయటికీ తిరుగుతున్న రామలింగానికి గూట్లో ఎండ్రిన్‌డబ్బా కనిపించింది. ఒక్క నిముషం నిలబడి ఆలోచించి గదిలోకి పోయి బకెట్ అత్తరుసీసా తెచ్చాడు. అత్తరు పారబోసి నిండా ఎండ్రిన్ పోశాడు. మూత పెట్టి జేబులో వేసుకున్నాడు.

రాత్రి భోజనానికి అందరికంటెముందు కూర్చున్నాడు. కూరతో తిన్నాడు. రాత్రిపూట పెరుగువేసుకునే అలవాటు ఆయింట్లో లేదు. కాగుతున్న పాలపిడత తెచ్చి పాలుపోసింది.


"అదక్కడపెట్టి పంచదార తే" అన్నాడు. ఆమె వెళ్ళింది పిడత అక్కడే పెట్టి. జేబులో సీసా తీసి మూత తీసి గభాలున పిడతలో గుమ్మరించాడు. తిరిగి మూతపెట్టి జేబులో పెట్టుకున్నాడు.

పంచదార వేసింది. పాలు మరిన్నిపోయబోయింది. "వద్దు" సరిగా కాగలేదు" అన్నాడు. ఆమె వంటింటిలో కెళ్ళింది.

"ఇస్సిస్సు" అన్నాడు. ఆమె వచ్చింది. "మజ్జిగపిడతలో కుక్కమూతి పెట్టింది. తొట్టిలో పొయ్యి" అన్నాడు.

* * *

అర్ధరాత్రి కావచ్చింది. ఎంత ప్రయత్నించినా రామలింగానికి కునుకు పట్టలేదు. కనురెప్పలు వాచిపోయాయి. పంచలోనుంచి తండ్రి గురక వినబడుతోంది. తన మంచం ప్రక్కనే చాపమీది సుభద్ర శ్వాస బుసపెటుతోంది. ఆ గురక, ఈ బుసా క్రమంగాఎక్కువై మళ్ళీ తగ్గిపోతున్నట్టనిపించింది రామలింగానికి. భయంతో కంపించి



## ప్రకటనకర్తలకు ఏజంట్లకు సూచన

జయశ్రీ సచిత్ర మాసపత్రికతో ఉత్తర ప్రత్యుత్తరములు జరుపు సందర్భంలో "మేనేజరు జయశ్రీ, సచిత్ర మాసపత్రిక, విజయవాడ-2" చిరునామాకు మాత్రమే వ్రాయగోర్తాము. వ్యక్తుల పేరట వ్రాయవద్దని మనవి.

పోయాడు. రోమాలు నిక్కబొడిచినయ్. భవిష్యత్తంతా అంధకారబంధురంగా తోచింది.

తెల్లవారగానే శవాలను బయట పెడతారు. చుట్టాలు, పక్కాళ్ళు: వెట్టివాళ్ళు, మునసబు, పోలీసులు, కోర్టు, ప్లీడర్లు, జైలు, ఉరికంబమూ ఒకటి తర్వాత ఒకటి మనసును వెంటాడి తరిమి తరిమి పిచ్చికుక్కల్లా పైనబడి పీకుతున్నాయి. పారిపోతే బాగానే వుంటుంది. కాని నేరం చేజేతులా ఋజువుచేసి కొన్నట్టే అవుతుందని భయపడ్డాడు.

సుభద్రను లేపి నిజమడుగుదామనుకున్నాడు, కాని ప్రయోజనం లేదు. అందుకు సమయం మించిపోయింది. అయినా సుభద్ర యేమి చెప్పినా తాను నమ్మటానికి సిద్ధంగా లేడు, కడుపులో దేవినట్టుంది. తనకేదయినా మందు పెట్టలేదుగదా వీళ్ళు!' అనుకున్నాడు. తొలికోడి కూసింది.

బొళుకు బొళుకున కక్కుతూ నరసింహం గారు లేచాడు. "అమ్మా సుభద్రా, కాసిని మంచి నీళ్ళు తేమ్మా, అన్నం అరగలేదు" అన్నాడు. సుభద్ర లేచి గ్లాసుతో నీళ్ళిచ్చి బొళుక్కున వాంతి చేసుకుంది గప్పుమని కిరసనాయిలు కంపు వచ్చింది. నరసింహంగారు ఏదో జ్ఞాపకము వచ్చినట్టు "రాత్రి పాల పిడత యిటు తేమ్మా" అన్నాడు. రామలింగం తృళ్ళిపడ్డాడు. ఆమె తెచ్చింది. పెరుగు లేదు. పచ్చగా, కుదపలుగా విరిగిన పాలున్నాయి కిరసనాయిలు కంపుంది. రామలింగం గుండెల్లో రైళ్ళు పరుగెత్తుతున్నాయ్.

వెంటనే పాలేరును లేపి బండి కట్టించుకుని హాస్పిటలుకు వెళ్ళారు. రామలింగాన్నెవరూ నిద్రలేపలేదు.

కక్కిందారనీ, ఎండ్రిన్ అన్నారనీ, ప్రమాదం లేదనీ, తిరిగి వస్తున్నారనీ, వార్తలు తెచ్చి పరామర్శించి పోతున్నారు. అప్పుల వాళ్ళు తలబాదుకొంటున్నారు. రామలింగానికి మతిపోయింది.

జేబులో సీసా తీసి చూశాడు ముప్పాతిక భాగం సీసా నిండుగా వుంది విసిరి నేలకేసి కొట్టాడు. పిచ్చివాడిలా తల గోడకేసి బాదుకున్నాడు. పైన తల్లి ఫోటో వ్రేలాడుతోంది. ఆమె చిరునవ్వు నవ్వుతుంది. "పిచ్చివాడిని చూసి నవ్వుతున్నావామ్మా! అవును. నాకోసం యేడ్చియేడ్చి అలిసిపోయావు. ఈ దౌర్భాగ్యపు బ్రతుకు బ్రతుకలేనమ్మా?" అని బావురుమని యేడ్చాడు. రివ్వున వెళ్ళి ఎండ్రిన్ డబ్బా మూత తీసి పైకెత్తి గొంతులోకి వంచుకుని గటగటా రెండు గుటకలు వేశాడు.

వెయ్యి మొసళ్ళు పట్టి నాలుకను వెనక్కు పీకుతున్నయ్. కళ్ళముందు భూమి గిర్రున తిరుగుతోంది. కాళ్ళ క్రింద భూమి క్రుంగిపోతోంది. నాలుగంగల్లో వెళ్ళి మంచం మీద పడిపోయాడు.

తెల్లవారింది. మామ, కోడలూ, వచ్చారు. అయినవాళ్ళూ, కాని వాళ్ళూ ఎందరో వచ్చారు. అప్పుల వాళ్ళూ వచ్చారు.

ఏడుపులు పెడబొబ్బలు కర్మకాండంతా యథావిధి జరిగింది. మరునాడు బట్టలు తెచ్చిన చాకలి, అయ్యగారి జేబులో వుందండీ! అంటూ పర్సు యిచ్చాడు. నిరాశతో తీసి చూసింది సుభద్ర. అందులో యేమీ లేదు కాగితం మడత క్రిందపడింది తీసి చదివింది. మళ్ళీ మళ్ళీ చదివింది, తేదీ తన పెళ్ళినాటిది. తన చుట్టూ ఆవరించిన అంధ

(తరువాయి 92 వ పేజీలో)

వప్పులూ వగైరా ఏర్పాట్లుకూడా చేస్తోంది. పెద్ద కోడల్ని చూడగానే అంది- "అమ్మాయ్! కాసిన్ని వత్తులు చేసి ఉంచరాదూ? తీరా ఆ వేళకి అవే మర్చిపోతాం."

రుక్మిణి నసుగుతూ-నసుగుతూ చెప్పేసింది, —"అత్తయ్యా! విజయ నోములవీ చెయ్యటం యిష్టం లేదంటోంది. వుపవాసం వుండలేనంటోంది. పోనిస్తురూ! ఏటాచేసినట్లు నే ఒక్కదాన్ని చేసుకుంటాను, పెద్ద ఆర్భాటాలెందుకూ?"

"అయ్యో! అదేమిటమ్మా" ఆశలన్నీ కొట్టుకు పోతొనట్టు చూసింది అత్తగారు- "ఇష్టం లేకపోవడం ఏమిటి? వరలక్ష్మీవ్రతం ఐదవతనాన్నిస్తుంది. అష్టయిశ్వర్యాలూ యిస్తుంది. కొత్తగా పెళ్ళయిన వాళ్లు విధిగా నోచి తీరాలి. మీరిద్దరూ పిల్లా పాపతో కన్నుల పండగలాగా వుంటే నాకదే పదివేలు" అంటూ వ్రతంతాలూకూ ప్రభావాన్ని మాటల్లో యిమిడ్చి చెప్పింది— "ఈరోజుల్లో వుపవాసాలు మాత్రం ఎవరుంటున్నారూ? ఫర్వాలేదు. కాఫీ తాగచ్చు ఫలహారము చేయచ్చు." అంటూ చిన్న కోడలికోసం - చదువుకున్న సుకుమారి కోసం - కొన్ని నిబంధనలు సడలించేసింది.

విజయకి మతిపోయింది.

ఓ క్షణం ఆగి అంది-"అత్తయ్యా, నేనొకటి అడిగేదా?"

"ఏమిటమ్మా అది?"

"మీరు వరలక్ష్మీవ్రతం చెయ్యలేదూ?"

"అయ్యో! ఒక్కసారా? ఐదారుసార్లు చేశాను."

"మరి...మరి...ఈ వ్రతం ఐదవతనాన్నిస్తుందన్నారుగా?"

"అయ్యోపిచ్చి తల్లీ నే చేసినపాపం - పుణ్యంకన్నా ఎక్కువైతే నారాతెలామారుతుందీ?" అంటూ నిట్టూర్చింది అత్తగారు.

విజయ తల తిరిగింది. ఇదెక్కడి వాదం? ఓవైపు పుణ్యం - మరోవైపు పాపం చేస్తోంటే చివరికి ఏది ఎక్కువైతే అదే మిగులుతుందన్న మాట. ఎన్ని పాపాలు చేసే వాళ్ళయినా—దాన్ని మించి పుణ్యాలు — అంటే పూజలూ—వ్రతాలూ—చేసేస్తే ఫర్వాలేదన్న మాట—అంత విస్మయంగానూ రుక్మిణి కేసి చూసింది విజయ.

"ఆవిడతో వాదించి లాభంలేదు. నోరు మూసుకో." అన్నట్టు చూసింది రుక్మిణి

కిక్కురుమనకుండా హాల్లో కెళ్ళిపోయిందివిజయ. కాస్సేపటికి రుక్మిణి పిల్లిలా నడుస్తూ వచ్చింది-"

"ఇంతకీ ఏం తేల్చుకున్నావ్?"

"నా కిష్టం లేదక్కయ్యా! ఆవిణ్ణి నిరాశపరిస్తే బాధపడతారేమోనని భయంగా వుంది." దీనంగా చూసింది విజయ.

రుక్మిణి నవ్వుతూ—"నేనొకబ్రహ్మాండమైన ఆలోచన చెప్తాను. ఏమిస్తావ్?" అంది.

"తల్లీ తల్లీ! నన్నీ కష్టం నుంచి గట్టెక్కించు నేను రాస్తోన్న నవల నీకు అంకిత మిస్తాను."

---

(88 వ పేజీ తరువాయి)

కారంలో వెయ్యి బాణాలు వెళ్ళినట్లువ్పించింది. కానీ అప్పటికే ఆమె కళ్ళు పోయాయి.

చదువుకున్న రోజులూ తానూ, కృష్ణా, రాధా కృష్ణులుగా నటించిన సన్నివేశాలూ, పొగడ్తలతో తనకు గల్గిన రోమాంచాలు. పరీక్షలు తెల్పిన నాటి మధురానుభూతులు, మరెన్నో మనోఫలకంమీద క్షణం మెరిసి మాసిపోయాయి

కలం పట్టుకుని కాగితం వెనుక వైపున - కృష్ణా!

వద్దరాని సంతోషంతో పన్నీరు చల్లావు. అది వరదలైనా నొసటి కుంకుమను చెరిపింది. విషానలమైన నన్ను దగ్ధం చేస్తోంది. ఇక నుంచైనా నీవురాసే వుత్తరాల మీద నీ పూర్తి పేరు వ్రాయటం అలవాటుచేసికో:"

విగతజీవి,

సుభద్ర,

కవరులో పెట్టి అడ్రసు వ్రాసింది.

యన్. కృష్ణవేణి, II. Msc.
యూనివర్సిటీ హాస్టల్స్,
వాల్తేరు.

★